

నేడు సిఎం జగన్ రాక..!

విపిఆర్‌లో వివాహానికి హాజరు -అధికారులు భారీ బందోబస్తు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు జిల్లాకు రానున్నారు. సూళ్లూరుపేట ఎంఎల్ఎ కిలివేటి సంజీవయ్య కుమార్తె వివాహానికి ఆయన హాజరు కానున్నారు. నేడు ఉదయం 11.45 నిమిషాలకు విజయవాడలో ఇందిరా గాంధీ స్టేడియంలో బిసి గర్జన అనంతరం ప్రత్యేక విమానంలో 2 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి విమానంలో రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారు. 2.55 నిమిషాలకు ప్రత్యేక హెలికాఫ్టర్‌లో కనుపర్తిపాడు హెలిప్యాడ్ గ్రౌండ్‌కు చేరుకుంటారు.3.25 నుంచి 3.45 గంటల వరకు ప్రజాప్రతినిధులతో ముచ్చటిస్తారు. 3.55 నుంచి 4.10 గంటల వరకు విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే సూళ్లూరుపేట ఎంఎల్ఎ కె.సంజీవయ్య కుమార్తె వివాహానికి హాజరవుతారు.4.20 గంటలకు కనుపర్తిపాడు నుంచి హెలికాఫ్టర్‌లో రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుంచి విమానంలో 6గంటలకు విజయవాడ చేరుకుంటారు. సిఎం రాక సందర్భంగా అధికారులు భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. మీడియా, ఇతర ప్రముఖులను ఎవరినీ అనుమతి ఇవ్వడం లేదు. కేవలం ముఖ్య అధికారులు, అధికారపార్టీ నేతలు మాత్రమే కొద్దిసేపు ఆయనతో కలిసే అవకాశం ఉంది.

బాలికలకు భరోసా ఏదీ..!

పాఠశాలల్లో చదువుకుంటున్న బాలికల తల్లిదండ్రులు గుండెలు తల్లడిల్లిపోతున్నాయి. నెల్లూరు నగరంలో వరుసగా జరుగుతోన్న సంఘటలు తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తోంది. పిల్లల్లోనూ మనో ధైర్యం దెబ్బతింటుంది. ఏది నిజం.. ఎంత నిజం..వాస్తవాలు ప్రపంచానికి చెప్పాల్సిన ప్రభుత్వం మొద్దునిద్ర పోతోంది. బాలికల తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారు. విద్యాసంస్థలు అవాస్తవాలంటున్నాయి. ఇందులో ఏది నిజమో విద్యాశాఖ, పోలీసు అధికారులు వాస్తవాలు బయట పెట్టడం లేదు. మీడియా, సోషల్ మీడియాల్లో వస్తున్న కథనాలు కలవర పెడుతున్నాయి. ఇది ఇలానే కొనసాగితే అభం, శుభం తెలియని చిన్నారుల పసి హృదయాలు చదువుల కన్నా, భయం, అభద్రతా భావం, ఉపాధ్యాయుల పట్ల నమ్మకం సన్నగిల్లుతోంది..

◆తల్లడిల్లుతోన్న తల్లిహృదయం
◆పాఠశాలల పిల్లల్లో అభద్రతా భావం
◆వరుస సంఘటనలు, ప్రభుత్వం మొద్దు నిద్ర

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి
తల్లిదండ్రులు, తరువాత అంతటి బాధ్యత గురువులదే. ఎందరో ఉపాధ్యాయులు విద్యార్థులను తమ కన్నబిడ్డల్లా చూసు కుంటు న్నారు. చదువులు చెబుతున్నారు. గురువంటే బాధ్యత, నమ్మకం, ధైర్యం ఇటీవల కాలంలో నెల్లూరు నగరంలోనూ, జిల్లా వ్యాపితంగా జరుగుతోన్న కొన్ని సంఘటనలు సమాజం పట్ల, గురువుల పట్ల నమ్మకం కోల్పోయే పరిస్థితులు నెల కొంటున్నాయి. ఇటీవల జరిగిన రెండు సంఘటనలు ప్రయివేటు పాఠశాలల్లోనే. అది చిన్నారులపైనే ఫీజుల పేరుతో వేలు, లక్షల రూపాయల దండకాలు చేస్తున్నారు. విద్యార్థుల రక్షణ, ఆటలు, చదువు అన్ని విషయాల్లో ప్రయివేటు స్కూళ్ల యాజమాన్యం జాగ్రత్తలు తీసుకోవాలి. తొలుత వేదాయపాళెం వద్ద 14 ఒవెల్ స్కూల్‌లో ఓ సంఘటన జరిగింది. విద్యార్థిని తల్లి చెప్పడంతో ఏం జరిగిందో బయటకు తెలిసింది. అమె అనేక రోజులుగా చెబుతున్నా యాజమాన్యం పట్టించు కోలేదని, అందుకే తమ బిడ్డపై లైంగిక దాడి జరిగిందని బయటకొచ్చి చెప్పింది. అటు తరువాత పోలీసులు, మీడియా, విద్యార్థుల తల్లిదండ్రులు వెళ్లి అనుకూలంగా కొందరు, వ్యతిరేకంగా కొందరు బయటకొచ్చారు. ఈ సంఘటన

నక్షత్ర హైస్కూల్

జిల్లా వ్యాపితంగా చర్చనీయాంశమైంది. పాఠశాలల్లో చదువుతోన్న పిల్లల తల్లిదండ్రుల పరిస్థితి ఆందోళనగా మారింది. విద్యాశాఖ అధికారులు విచారణ జరిపారు. పోలీసులు కేసు పెట్టారు. ఏదో జరిగిందే భవన అందరిలో ఉంది. అసలు ఏం జరిగింది, ఎలా జరిగింది. వాస్తవమెంత, పిల్లలకు భరోసా ఏమిటి అనేది ఏ ఒక్క అధికారి నుంచి బయటకు రాలేదు. కేవలం విచారణ జరిపి చేతులు దులుపుకున్నారు. తప్పు చేసిన వ్యక్తులకు కఠినమైన శిక్ష పడాలి. ఉపేక్షించిన పాఠశాల యాజమాన్యాంపై చర్యలు తీసుకోవాలి. ఈ సంఘ టనలో ఇతర విద్యార్థులకు భరోసా కల్పించ లేకపోయారు. మరొకరు తప్పుచేయాలంటే భయపడేలా చర్యలుండాలి. ఈ సంఘటన మరవక ముందే నక్షత్ర స్కూల్‌లో మరో విద్యార్థినిపై ఇలాంటి సంఘటన బయటకొచ్చింది. తప్పుచేసినప్పుడు చర్యలు లేకపోతే భయం ఉండదు. అలాంటిదే ఇప్పుడు జరిగిందా అనే అనుమానం కలుగుతోంది. ఈ సంఘటనలో విద్యార్థిని తల్లి బయటకొచ్చింది. తమ బిడ్డకు అన్యాయం జరిగిందని చెప్పింది. మరో వైపు అలాంటిది ఏమీ లేదంటూ మరికొందరు ముందుకొచ్చారు. ఈ కేసులో ఏం జరిగింది. వాస్తవాలు ఏమిటి అనేది ఇప్పటికీ బయట కురాలేదు. పోలీసులు, విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారో తెలియడం లేదు. ఇవి సున్నితమైన విషయాలు, ఎందరో పిల్లల భవిష్యత్తు, సమాజానికి సంబంధించి అంశాల్లో ప్రభుత్వ వ్యవహరిస్తున్న తీరు అందరినీ విస్మయం కలిగిస్తోంది. మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలుండాలి. పాఠశాలలకు వెళ్లే బాలికల్లో ధైర్యం నింపాలి. ప్రస్తుతం జరుగుతున్నట్లు కనిపించడం లేదు. ప్రభుత్వ అధికారుల తీరు ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం స్పందించకుంటే మరో ప్రమాదం పొంచి ఉంటుంది. ఏం చేస్తారో చూడాలి.

రెవెన్యూ వసూళ్లపై ప్రత్యేక దృష్టి

నెల్లూరు: నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్తి, కుళాయి, డ్రైనేజ్ తదితర రెవెన్యూ వసూళ్లను వేగవంతం చేయాలని సచివాలయ కార్యదర్శులను కమిషనర్ హరిత ఆదేశించారు. స్థానిక 17/2 ఆకుతోట సచివాలయాన్ని కమిషనర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాల అమలు రికార్డులను, సిబ్బంది హాజరును పరిశీలించి, సచివాలయం పరిధిలోని గృహాలు, కమర్షియల్ భవనాలన్నింటికీ చెత్త సేకరణ బిన్స్ పంపిణీ చేసారా అని విచారించారు. కమర్షియల్ ఆస్తి పన్నుతో పాటు, ఇంటింటి చెత్త సేకరణకు యూజర్ చార్జీల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సచివాలయం కార్యదర్శులను ఆదేశించారు. మంచినీటి కుళాయిల నూతన కనెక్షన్ల మంజూరుకు ప్రజల్లో అవగాహన పెంచాలని, అనుమతులు లేని కనెక్షన్లపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యదర్శులంతా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ప్రతిరోజూ తప్పక ధరించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పేనేటి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై

ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

పిడిఎఫ్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి మిగడ వెంకటేశ్వర్లరెడ్డి

ఎం వెంకటేశ్వర్లరెడ్డి

ప్రజాశక్తి -కందుకూరు : ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడ నాడాలని పిడిఎఫ్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి మిగడ వెంకటేశ్వర్ల రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వివిధ సంస్థల్లో గ్రాడ్యుయేట్లను మంగళవారం ఆయన కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మిగడ వెంకటేశ్వర్ల రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పెద్దలు పాదయాత్రలో ఇచ్చిన హామీలు మరిచి నేడు పరిపాలన చేస్తున్నారన్నారు. సిపిఎస్‌ను రాజస్థాన్ ,ఝార్ఖండ్, ఛత్తీస్‌గడ్‌లో రద్దు చేశారన్నారు. ఎపిలో ఆదిశగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వెంకటేశ్వర రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో 2.5 లక్షల ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి ఆ పోస్టులను రద్దు చేయడానికి సిద్ధం కావడం సమంజసం కాదన్నారు. పెన్షనర్లకు పిఆర్‌సి అరియర్స్ 60 నెలలుగా బకాయి చెల్లించలేదన్నారు.సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ లలో భారీగా ఖాళీలు ఉన్నాయన్నారు. మార్చిలో జరిగే ఎన్నికల్లో గెలిస్తే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ,నిరుద్యో గులతో కలిసి పోరాటాల్లో పాల్గొంటూ వారి సమ స్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాటం చేస్తామని వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు.

తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో

అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

నెల్లూరు : ఈనెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జిల్లాలో భారీ వర్షాలు కురవ నున్న దృష్ట్యా అందరూ ప్రధాన కార్య స్థానాల్లో అందుబాటులో అప్రమత్తంగా ఉండి ఆస్తి ప్రాణ నష్టాలు జరగకుండా నివారించాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు నాలుగు రోజులు పాటు జిల్లాలో ఉరు ములతో కూడిన భారీ వర్షాలు సంభవిస్తాయన్నారు. గంటకు 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. జిల్లా యంత్రాంగం అంతా ఎటువంటి పరిస్థితులు ఎదురైన సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. టెలి కాన్ఫరెన్స్ సంయుక్త కలెక్టర్ రోణంకి కూర్మానాథ్, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక ,సహాయ కలెక్టర్ విద్యా దరి, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ పాల్గొన్నారు.

చక్రధర్‌బాబు, కలెక్టర్

కమిషనర్ సూచనలు

వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని ప్రజలు భారీ వర్షాలు పడున్న నేపథ్యంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సచివాలయ సెక్రటరీలు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఏలాంటి విపత్కర పరిస్థితులనైనా దీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కమిషనర్ హరిత ఆదేశించారు. మంగళవారం నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు : పట్టణంలో ఎంఎల్‌సి తూమాటి మాధవరావు పి.యస్ఓ విజయభాస్కర్ జన్మదినం సందర్భంగా 100 దుప్పట్లలను ఐ. ఎఫ్.సి ఫౌండేషన్ వారికి అందజేశారు. ఆ ఫౌండేషన్ నిర్వాహకులు ఆ దుప్పట్లను చలితీవ్రత ఎక్కువగా ఉన్న ఊరిబయట ప్రాంతాల్లో నివాసం ఉండే వద్దులకు, పిల్లలకు అందజేశారు. ప్రెసిడెంట్ సాజిద్, సెక్రటరీ షంషేర్, ట్రెజరర్ హఫీజ్, ఇంఛార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, కిరణ్ పాల్గొన్నారు.

విరాళం అందజేత

కందుకూరు : అంకమ్మ తల్లి ఆలయ పునర్ నిర్మాణం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతుంది. ఈ నేపథ్యంలో శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి పాదాల చెంత ఉంచే సువర్ణ యంత్రానికి అనుమోలు రమణయ్య భార్య జోష్ణ ఒక గ్రాము బంగారానికి గాను రూ.5116 విరాళం అందజేశారు. ఎనిమిరెడ్డి ,వెంకటరెడ్డి ఉన్నారు.

సమన్వయ కమిటీ సమావేశానికి 'ఇంటూరి' హాజరు

ప్రజాశక్తి -కందుకూరు : ఉమ్మడి నెల్లూరు జిల్లా టిడిపి సమన్వయ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ కోఆర్డినేటర్, బనగానపల్లె మాజీ ఎంఎల్ఎ బిసి జనార్దన్ రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు. కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. 22, 23, 24 తేదీల్లో అధినేత నారా చంద్రబాబునాయుడు పర్యటన, తదితర అంశాలపై చర్చించారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కూడా హాజరయ్యారు.

రైతులకు సూచనలు

ప్రజాశక్తి -గుడ్లూరు : మండలంలో సాగవతున్న జామ మామిడి, సపోటా పండ్ల దిగుబడులకి సూచనలు పాటించాలని ట్రైనీ కలెక్టర్ మహేష్ పండ్ల తోటలు రైతులకి సూచించారు. ఆయన మండలంలోని గుడ్లూరు, కొత్తపేట, కోట్లూరు, తేట్టు ,స్వర్ణజపురం తదితర గ్రామాల్లో సాగుతున్న పండ్ల తోటలని మంగళ వారం పరిశీలించారు. తైవాన్ జామ కాయల్లో పురుగు నివారణకు రైతులకి పలు సూచనలు చేశారు. ఎన్ఆర్జిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి శిక్షణ

వలేటివారిపాలెం : పంచాయతీలలో జిపిడిపి 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రణాళిక తయారుచేయడానికి మండల స్థాయిలో శిక్షణా కార్యక్రమం ఈ నెల 7,8వ తేదీల్లో నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ షేక్ రఫీక్ అహ్మద్ తెలిపారు. అధికారులందరూ హాజరుకావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

ఎలుకల నివారణకు అవగాహన..!

తోటపల్లిగూడూరు : వరిపంటలో ఎలుకల కలుగచేయు నష్టాన్ని దష్టిలో పెట్టుకొని ఎలుకల నివారణకు ఎర-తెర అనే పద్ధతిపై వ్యవసాయ శాఖాధికారులు అవ గాహన కల్పించారు. మంగళవారం ఎంఇఒ యు. గీతాకుమారి పర్యవేక్షణలో కషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.ఎల్. శివ జ్యోతి, అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని పాపిరెడ్డిపాలెం గ్రామలో రైతులకు అవగాహన కల్పించారు.

హోంగార్డుల సేవలు అభినందనీయం

నెల్లూరు : శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు వెన్నెముకవలే నిలిచి విధి నిర్వహణలో కీలక భూమికను పోషిస్తున్న హోంగార్డుల సేవలు అభినందనీయమని ఎస్‌పి సిహెచ్ విజయరావు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో 60వ హోం గార్డుల వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌పి సిహెచ్ విజయరావు అడిషినల్ ఎస్‌పి శ్రీనివాసరావు హోంగార్డు యూనిట్ ఆర్ఐ మాట్లాడారు. జిల్లా పోలీసు శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నెల్లూరు : స్థానిక వేదాయపాళెం ప్రాంతంలోని మాన్సూర్‌నగర్ భవన్‌లో సిఐటియు జిల్లా 11వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సిఐటియు ప్రధానమైన కార్మిక సంఘం ఉందన్నారు. ఈ సంఘం లో 40 వేల మందికి పైగా సభ్యులను కలిగిన ఏకైక ట్రేడ్ యూనియన్ సిఐటియు అన్నారు. కార్మికుల సమస్యలే కాకుండా ప్రజా వ్యతిరేక విధానాలను ప్రభుత్వం అమలు చేస్తే వాటికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. అటువంటి సంఘం జిల్లా మహాసభలు ఈ నెల 11 ,12 తేదీల్లో ఆత్మకూరు పట్టణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సిఐటియు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కొండా ప్రసాద్, కిన్నెర కుమార్, ఆఫీస్ బేరర్స్ బత్తల కష్ణయ్య,దేవతాటి సంపత్ కుమార్, సంధాని, ఎం. సుధాకర్, ఈఎస్. బాబు,బి. అంజిరెడ్డి, సుజాతమ్మ, కమిటీ సభ్యులు అరవ మోహన్, ఎస్.కె ఖలీల్, కండే కోటేశ్వరరావు, ఈశ్వర్ రెడ్డి, అమత దేశ మూర్తి, ఎస్‌కె. శంషాద్, చిట్టి బాబు,కె. శ్యామ్ సన్ పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి



నెల్లూరు : ప్రపంచం గర్వించదగిన అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబు కొనియాడారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ చక్రవర్తితో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఎపి ఎన్‌జిఒ భవనంలో బిఆర్ అంబేద్కర్ 66 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి. పెంచలరావు మాట్లాడారు. కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో మంగళవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 66 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జియస్టీ అసిస్టెంట్ కమిషనర్ ఉషా కిరణ్ హాజరయ్యారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కషి చేయాలని నగర పాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ తెలిపారు. మంగళవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక వి.ఆర్ కళాశాల కూడలిలోని ఆయన విగ్రహానికి మేయర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో : కెవిపిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంప సుధీర్ కుమార్ మాట్లాడారు. పి.కిరణ్ కుమార్, వైష్ణవి, శ్రీజా, ప్రియా, తేజా, అక్షయ్ పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో..
ప్రపంచ మేధావి, భారత స్వతంత్ర సమరయోధుడు ,రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహనేత ,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66 వర్ధంతిని పురస్కరించుకొని డివైఎఫ్ఐ రూరల్ కమిటీ ఘన నివాళి అర్పించింది. నగరంలోని విఆర్‌సి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రూరల్ కార్యదర్శి కండె కోటేశ్వరరావు మాట్లాడారు. డివైఎఫ్ఐ కార్యదర్శి వర్గ సభ్యులు డబ్బుగుంట శ్రీనివాసులు దేవతాటి రాజా నాయకులు సనత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

టిడిపి ఆధ్వర్యంలో : రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని నగరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి టిడిపి నేతలు ఘన నివాళులు అర్పించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు ఒంగోలు పార్లమెంట్ల పరిశీలకులు బీసీ జనార్దన్ రెడ్డి మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, నియోజకవర్గ ఇన్చార్జులు బొల్లినేని రామారావు, నెలవల సుబ్ర హ్మణ్యం, నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెంలో..

ఆర్టీసీ గ్యారేజీలో : ఆర్‌టిసి ఎన్ఎల్ఆర్ వన్ డిపో గ్యారేజీలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఎడి టి. శోభామంజరి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. డిపో మేనేజరు మురళీకష్ణ, ఎంఎఫ్ , సి.యస్.ఐ వెంకటేశ్వర్లు, ఘట్టమనేని శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కందుకూరు : అంబేద్కర్ 66 వ వర్ధంతిని టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కందుకూరు నియోజవర్గ పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

కందుకూరు : డాక్టర్ అంబేద్కర్ 65వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం కూడలిలో ఎ.ఎ.డి, దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో..

అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎ.ఎ.డి మాజీ అధ్యక్షులు గేరా చిరంజీవి మాట్లాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం పాటుపడాలన్నారు. సామాజిక వేత్త పాలేటికోటేశ్వరరావు, న్యాయవాది ముప్ప వరపు కిషోర్, ఎ.ఎ.డి ఉపాధ్యక్షుడు చనమాలకోటేశ్వరరావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో గాండ్లహరిప్రసాద్, నూకతోటిప్రసాద్ ,గేరామ నోహర్, రేణమాల అయ్యన్న ,రావులకొల్లు బ్రహ్మానందం పాల్గొన్నారు.

వలేటివారిపాలెం : అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగం పూర్తి చేసేందుకు అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. ఎంపిడిఒ షేక్ రఫీక్ అహ్మద్, కార్యదర్శులు, ఉపాధిహామీ పథకం ఎపిఒ షేక్ సమీర్‌బాషా, సిబ్బంది, చుండి సర్పంచ్ ఇరపని సతీష్, పరిటాల వీరాస్వామి, ఎ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పొదలకూరు : మండల వైసిపి నాయకులు, పంచాయతీ పాల కవర్గం, అంబేద్కర్ యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో బి.ఆర్ అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు.జెడ్‌పిటిసి తెనాలి నిర్మలమ్మ, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ ,ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, వైసిపి గార్ల పెంచలయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..
రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 66 వర్ధంతిని పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రూరల్ అధ్యక్ష,ఉపాధ్యక్షులు సుకుమార్, వైష్ణవి మాట్లాడారు. అంబేద్కర్ ఆశయ స్ఫూర్తికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, తూట్లు పొడుస్తున్నాయన్నారు.

కందుకూరులో..

పొదలకూరులో..

'ఆర్చరీ'లో తిరుగులేని 'బాణాలు' ఈ బాలికలు..

సింహపురి ఇంటర్నేషనల్ స్కూల్‌కు నాలుగు పతకాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
మండలంలోని పేడూరులో ఉన్న సింహపురి ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం (సిబిఎస్ఇ) హైస్కూల్ బాలికలు ఆర్చరీ పోటీల్లో అద్భుతంగా రాణించారు.ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (హైదరాబాద్)లో ఈ నెల 2 నుంచి 4వ తేదీ వరకు 2022-2023 రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ ఆర్చరీ టోర్నమెంట్ జరిగింది. ఈ టోర్నమెంట్‌కు సింహపురి ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నుంచి 18 మంది బాల బాలికలు పాల్గొన్నారు. మామిడాల లక్ష్మి ప్రసన్న, కైతేపల్లి పుష్పలత, చింతాడ కావ్యశ్రీ, పూనమల్లి సాత్వికలు ఆర్చరీ అండర్ 14 విభాగంలో ప్రతిభను ప్రదర్శించి బ్రాంజ్ (కాంస్య) పతకాలను సాధించారు. డి ఉమేష్ సాయి, ఎన్. ఉద్దిష్, రవీంద్ర, జోనాతాన్, లిఖిత్, సాత్విక్, జగన్, భవిత, దేదీప్య, అశ్విత, జశ్వంత్, నితిన్, గోకుల్, అజయ్ లు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందుకున్నారు. ఆర్చరీలో కోచ్ విజయ్ భరద్వాజ్ నుంచి క్రీడాకారులు శిక్షణ పొందారు. ఫిజికల్ డైరెక్టర్‌గా పి. అజిత్ వ్యవహారించారు. స్కూల్ చైర్మన్ డి. శివ కుమార్ అంత ర్జాతీయ స్థాయి ప్రమాణలతో విద్యనందించడంతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. అందుకు ఈ స్కూల్ బాలికలు క్రీడల్లోనూ రాణించడమే నిదర్శనమంటున్నారు. ప్రిన్సిపల్ జీనత్ బేగం మోగుల్ శిక్షణలో ఈ స్కూల్ విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిశారు.



క్రీడాకారులతో స్కూల్ చైర్మన్ శివకుమార్, సిబ్బంది

ఆర్చరీ పోటీల్లో తమ బిడ్డలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న చైర్మన్ శివకుమార్‌ను తల్లిదండ్రులు అభినందిస్తున్నారు. ఆర్చరీ పోటీల్లో పేడూరుకు రాష్ట్ర స్థాయి గుర్తింపు తీసుకొచ్చిన క్రీడాకారులను గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు. పతకాలు సాధించిన విద్యార్థులు, కోచ్ భరద్వాజ్ లను చైర్మన్ శివకుమార్, ప్రిన్సిపాల్ జీనత్ బేగం మొగల్, ఛైర్పర్సన్ విజితలు ప్రత్యేకంగా అభినందించారు.

వైసిపి పాలనలోనే బిసిలపై దాడులు

ప్రజాశక్తి -కందుకూరు: బిసిలను నిరంతరం అణగదొక్కుతూ వారికి అందాల్సిన వాటాను దక్కనీయకుండా కుట్రలు పన్నిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, 2024 ఎన్నికల్లో ఆయన్ను ఇంటికి సాగనం పితీరుతామని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన బీసీలకు... కార్యక్రమం కందుకూరులో మంగళవారం నిర్వహించారు. తొలుత పూలే విగ్రహానికి నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, గుడ్లూరు మండల అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కష్ణ, నెల్లూరు పార్లమెంట్ బీసీ సాధికార సమితి కష్ణ బలిజ సంఘ కన్వీనర్ పసుపులేటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

జడ శ్రావణ్ కుమార్‌ను కలిసిన కంచర్ల శ్రీకాంత్

ప్రజాశక్తి -కందుకూరు : తూర్పు రాయలసీమ నియోజకవర్గ టిడిపి గ్రాడ్యు యేట్ ఎంఎల్‌సి అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మంగళవారం జై భీమ్ భారత పార్టీ అధ్యక్షుడు మాజీ న్యాయమూర్తి ప్రస్తుత హైకోర్టు న్యాయ వాది అయిన జడ శ్రావణ్ కుమార్‌ను విజయవాడలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలవాతో సత్కరించారు. వచ్చే మార్చిలో జరిగే గ్రాడ్యుయేట్ ఎన్నికలలో సహకరించాలని ఆయన్ను కోరారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులతో మాట్లాడి ఆయన సానుకూలంగా స్పందించారు.

బైక్‌ను ఢీకొన్న కారు

టిడిపి నాయకులు కృష్ణ యాదవ్‌కు తీవ్రగాయాలు

పొదలకూరు : గుర్తుతెలియని కారు వెనక వైపు నుంచి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై నున్న టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పల్లారపు.కష్ణ యాదవ్‌కి తీవ్రగాయాలయ్యాయి. బాధితుడి వివరాల మేరకు తాటిపర్తి గ్రామానికి చెందిన కష్ణ యాదవ్ తన సొంత పనుల మీద మంగళవారం పొదలకూరుకి బయలుదేరాడు. మార్గమధ్యంలో వరదాపురం సమీపానికి వచ్చాక తన వెనకవైపు నుంచి అతివేగంగా వచ్చిన ఎర్ర కారు కష్ణ వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో కష్ణ బైక్ పై నుంచి ఎగిరి రోడ్డుకు అవతల పడ్డాడు. వెంటనే స్పృహతప్పిపడిపోయాడు. వెంటనే ఓ రైతు కష్ణను తాటిపర్తికి తీసుకెళ్లాడు. ఆర్ఎంపి డాక్టర్ వద్ద ప్రథమ చికిత్స చేయించాడు. తర్వాత మెరుగైన వైద్య చికిత్స కోసం పొదలకూరు సిహెచ్ లో చేరారు. ఆయన్ను టిడిపి నాయకులు మల్లికార్జున్ నాయుడు, కోవూరు వెంకటేశ్వర్లు నాయుడు, శ్రీనివాసులు,సందీప్ లు కష్ణ యాదవును పరామర్శించారు. ఈ ప్రమాదంపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగుల ఆందోళన



ప్రజాశక్తి -పొదలకూరు : అకారణంగా ఇద్దరు ఉద్యోగులను తొలగించడంతో సాటి ఉద్యోగులు ఆందోళనకు దిగారు. ఈ సంఘటన మండలంలోని కిసాన్ క్రాఫ్ట్ వద్ద మంగళవారం జరిగింది. బాధితుల వివరాల మేరకు మండలంలోని ఆనాటికంద్రికకు చెందిన ఉమాశంకర్ ఒకటిన్నర ఏడాది నుంచి సంగం మండలం, వెంగారెడ్డిపాళెంకు చెందిన శ్రీనాథ్ ఏడాది నుంచి కిసాన్ క్రాఫ్ట్ లో టెక్నిషియన్లు విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎటువంటి కారణం లేకుండా ఆ ఇద్దరిని యాజమాన్యం తొలగించింది. తమను ఎందుకు తొలగించారో చెప్పాలని అడిగితే యాజమాన్యం స్పందించడం లేదన్నారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఉన్నపళంగా ఉద్యోగం ఊడగొడితే తామేమి చెయ్యాలంటూ భాధితులు వాపోతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మిగిలిన సుమారు 200 మంది ఉద్యోగులు ఆందోళనకు దిగారు.

సమాచార చట్టాన్ని సద్వినియోగం చేసుకుందాం : టిడిపి

నెల్లూరు : టిడిపి నాయకులు పెట్టిన కేసులను పట్టించుకోని అధికారులపై ప్రైవేటు కేసులు వేయాలని, సమాచార హక్కు చట్టం కింద సమాచారాన్ని తెప్పించుకొని, న్యాయపరంగా ముందుకు వెళ్లాలని టిడిపి సమన్వయ కమిటీ సమావేశంలో నాయకులు పిలుపు నిచ్చారు. మంగళవారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, రూరల్ నియోజకవర్గం ఇంఛార్జి అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన ఉమ్మడి నెల్లూరు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు ఒంగోలు పార్లమెంట్ల పరిశీలకులు బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చంద్రబాబు పర్యట, ఇదేం ఖర్మ కార్యక్రమం అమలు తీరు తదితర అంశాలపై చర్చించారు. మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, ఉమ్మడి నెల్లూరు జిల్లా నియోజకవర్గ ఇన్‌ఛార్జులు , ముఖ్య నేతలు పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఉదయగిరి

జయహో బిసిల మహాసభను జయప్రదం చేయాలని ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైసిపి క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్‌సి ఎస్‌టి బిసి మైనార్టీ ప్రతి ఒక్కరి ఆరాధ్య దైవమని ప్రతి ఒక్కరికి ఆయన ఆదర్శప్రాయుడన్నారు. అనంతరం బుధవారం విజయవాడలో జరుగు జయహో బిసిల మహాసభలో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ గడియాళ్ళ ఎస్తాక్, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, ఉప సర్పంచ్ మార్తాల హుస్సేన్, నాయకులు కల్లూరి కృష్ణారెడ్డి, రోజా స్వామిదా పెంచలయ్య, సుందర బాబు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు బుధవారం విజయవాడలో జరుగనున్న "జయహో బి.సి." సదస్సును జయప్రదం చేయాలని ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం వై.ఎస్.ఆర్.సి.పి. కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో బిసి నాయకులు జంపాని రాఘవులు, సన్నిబోయిన ప్రసాద్, నాగనూరి శ్రీనివాసులు, నాయుడు రామ్ ప్రసాద్, పుత్తూరు నాగాచారి, షాహుల్ హమీద్, గుద్దూరు మాల్యాద్రి, తదితరులు పాల్గొని మాట్లాడారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-మర్రిపాడు : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనం అభివృద్ధికి కృషి చేయాలని బుధవాడ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ హరిబాబు, ఈశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. వైసిపి నాయకులు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పర్యావరణ పరిరక్షణకు లక్ష మొక్కలు నాటే దృఢ సంకల్పంలో తాము తోడుంటామన్నారు. ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం, వాతావరణం అందించా లని తెలిపారు. పాఠశాలలు, ఇళ్ల వద్ద మొక్కలు నాటాలన్నారు. ఇదే కారణంగా ఎంఎల్‌ఎ చేపట్టిన ఏ కార్యక్రమంలోనైనా తాము వారి అడుగు జాడల్లో నడుస్తామని తెలియజేశారు. పంచాయతీ వ్యాప్తంగా దాత చింతగుంట రాజశేఖర్‌రెడ్డి సిమెంట్ బెంచ్‌లు ఏర్పాటు చేయగా, రాబోవు రోజుల్లో ఇంకా కొన్ని చోట్ల సిమెంట్ బెంచ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి లెనిన్, వైసిపి నాయకులు శివ, రామకృష్ణారెడ్డి, ఆబ్బులు పాల్గొన్నారు.

'పవనన్న అన్నం బండి'

ప్రజాశక్తి-కావలి : "డొక్కా సీతమ్మ" స్ఫూర్తితో పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు జనసేన నాయకుడు సిద్ధు ప్రారంభించిన "పవనన్న అన్నం బండి" మంగళవారం ద్వారా 150వ రోజుకు చేరింది. స్థానిక ఏరియా హాస్పిటల్‌లో 100 మందికిపైగా పేదలకు భోజనం అందించాడు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన జిల్లా నేత మనుక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ 150రోజుల నుండి పవనన్న అన్నం బండి ద్వారా సిద్ధు పేదల ఆకలి తీర్చడం గొప్ప విషయమన్నారు. జనసేన జిల్లా ఉపాధ్య క్షులు సుధీర్, ప్రధాన కార్యదర్శి మున్వర్, తోట వెంకటశేషయ్య, రూరల్ అధ్యక్షులు తిరుపతి స్వామి, సురేంద్ర నాయుడు, మనోజ్, తోటసాయి, చిన్నా, జోషి, చేవూరు సాయి, కరీమ్, హరీష్, నవీన్, బ్రహ్మయ్య, కార్తీక్, మనోహర్, కమల్, ధర్మతేజ పాల్గొన్నారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి : జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ఆశా కార్యకర్తలకు, ఎఎన్ఎంలకు శిక్షణ డాక్టర్ శివ కల్పన అవగాహన కల్పించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టి కేసులను గుర్తించడానికి ఎల్‌సిడిసి సర్వేను గత 15వ తేదీ నుంచి డిసెంబర్ 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఆశా కార్యకర్తలు ఇంటిని సందర్శించి స్పర్శ లేని మచ్చలను గుర్తించి వారి వివరాలను వైద్యాధికారికి అందించాలని తెలియజేశారు. అదేవిధంగా ఇంటిలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు నిమోనియా లక్షణాలు జ్వరం, శ్వాస తీసుకోలేక పోవడం ఆయాసం, దగ్గు, రొంప లక్షణాలు కనిపించిన పిల్లల వివరాలను ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ప్రతి ఆశా కార్యకర్త ఎఎన్ఎం, వాలంటీర్‌కు సహకరించి ఈ కెవైసి పూర్తిగా చేయించాలని తెలిపారు. ప్రతి ఆశా కార్యకర్త వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని, వ్యాధులు వివరణ వివరాలు తెలపాలన్నారు. సామాజిక ఆరోగ్య అధికారిని శివకుమారి, ఆరోగ్య విద్యాధికారి కె.వెంకటసుబ్బయ్య, పర్యవేక్షకులు, ఎస్.కె.అక్బర్ బాషా, వై.చెన్నయ్య, ఐ.ఝాన్సి, పి.ఫేబి, బాల జ్యోతి పాల్గొన్నారు.

ఆర్‌టిసి మేనేజర్‌కు 'మన ఫౌండేషన్' వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఆయుర్వేద ఔషధ తాగునీరు అపరిశుభ్రతపై మన ఫౌండేషన్ సభ్యులు ఆర్‌టిసి డిపో మేనేజర్ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. మంగళవారం పంచాయతీ కార్యదర్శి ఆర్‌టిసి డిపో మేనేజర్‌కు మన ఫౌండేషన్ కమిటీ సభ్యులు ఆయుర్వేద వనమూలికలు ద్వారా జీవనాధారమైన తాగునీరును ప్రయివేటు హెయిర్ బస్సులు రాత్రి సమయంలో నీటిని అప్రశుభ్రం చేస్తుండడంపై వారిని అడ్డుకొని ఆందోళన చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు వినతులు అందజేశారు. కార్యక్రమంలో మన ఫౌండేషన్ సభ్యులు మురళి, బాబు, గౌస్ బాషా, మున్నా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-కొడవలూరు : కొడవలూరు నార్త్ రాజుపాళెం హరిజనవాడలో తన సొంత నిధులతో నిర్మించిన శ్రీ కోదండరామ స్వామి వారి నూతన ఆలయ చిత్రపట ప్రతిష్టాపనా మహోత్సవ ఏర్పాట్లను డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు పర్యవేక్షించారు. బుధవారం జరిగే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

నేడు 'ఇదేమి ఖర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి-వరికుంటపాడు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు, ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకటరామారావు అదేశాల మేరకు బుధవారం వరికుంటపాడు మండల పరిధిలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకటరామారావు, కంభం విజయరామిరెడ్డి, మాజీ జెడ్‌పి చైర్మన్ చంచల బాబు యాదవ్ హాజరవుతారని తెలిపారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి : పోరాడి సాధించుకున్న హక్కులు, సౌకర్యాలు దూరమౌతున్నాయని ఇకనైనా మెల్కోవాలని ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గ ఎంఎల్‌సి అభ్యర్థి రమణా రెడ్డి కోరారు. మంగళవారం ఉదయగిరి, దుత్తలూరు మండలాల పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో, కళాశాలల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఆయనవెంట వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ఎపిటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి.తిరుపతి రెడ్డి, బిటిఎ జిల్లా నాయకులు జ్యోతి శ్రీనివాసులు, రిటైర్డ్ ఎంఇఒ జీ.ఓబులు రెడ్డి, ప్రయివేట్ విద్యా సంస్థల సంఘం నాయకులు కె.వి.రత్నం, జి.శ్రీనివాసులు రెడ్డి, ఎపిటిఎఫ్ ఉదయగిరి, దుత్తలూరు మండలాల నాయకులు ఎమ్‌డి.ఖాజా, ఓబులేసు, రమణా రెడ్డి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న గృహాలను వేగవంతంగా కట్టించాలని కావలి ఆర్‌డిఓ శీనా నాయక్ పేర్కొన్నారు. బోగోలు మండలంలో వేసిన లేఔట్లను మంగళవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ వెంకటయ్య, ఎంపిడిఓ గోవిందరావు, డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రామ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

ప్రజాశక్తి-జలదంకి : మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం మంగళవారం రెండవ రోజు ముగిసింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎస్.శ్రీధర్ బాబు మాట్లాడుతూ శిక్షణలోని సూచనల మేరకు గ్రామ స్థాయిలో అందరూ పంచాయతీ కార్యదర్శులు శిక్షణ కార్యక్రమం నిర్వహించి గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయాలని సూచించారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

ప్రదర్శనలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి రామన్న

ప్రజాశక్తి-కావలి

ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులకు 5 సంవత్సరాల వయోపరిమితిని పెంచాలని, పరీక్షా కాలవ్యవధిని 90 రోజులకు పొడిగించాలని ఫైర్, జైలు వార్డెన్ పోస్టులు విడుదల చేయాలని డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా హాస్పటల్ వద్ద నుండి ఆర్‌డిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఓ కార్యాలయంలో ఎఒ సూర్యనారాయణ సింగ్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎపి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా పోలీస్, కానిస్టేబుల్స్ 6100, ఎస్ఐ 410 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఇందులో ఫైర్, జైలు వార్డెన్‌ల పోస్టుల ప్రస్తావనే లేదని తెలిపారు. దాదాపు నాలుగు సంవత్సరాల తర్వాత పోలీస్ నోటిఫికేషన్ విడుదలైన తక్కువ పోస్టులతో నోటిఫికేషన్ రావడం, వయోపరిమితి, పరీక్ష కాల వ్యవధి తక్కువగా ఉండడంతో ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులకు ప్రిపేరయ్యే అభ్యర్థుల్లో ఆందోళన కలుగుతుందన్నారు. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసిన ఎస్ఐ, కానిస్టేబుల్స్ నోటిఫికేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసుకొని పైఅంశాలను నోటిఫికేషన్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి ఎం.రమణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల ముందు పాద యాత్రలో సంవత్సరానికి 6700 పోస్టులను విడుదల చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పటికి మూడు సంవత్సరాలు దాటిన తర్వాత కేవలం 6511 పోస్టులను విడుదల చేయడం దారుణ మన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి నోటిఫికేషన్లు లేకపోవడంతో లక్షలాది మంది డిగ్రీలు పీజీలు చదువుకొని సంవత్సరాల తరబడి ప్రిపేర్ అయిన వారికి ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్‌లో వయసు లేదనే కారణంతో ఉద్యోగా లకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్ఐ కానిస్టేబుల్ అభ్యర్థుల వయోపరిమితి ని పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు అందరూ ఏకమై ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాడు తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పెంచలనరసింహం, డివైఎఫ్ఐ నాయకులు కృష్ణమోహన్, పాశం కోటేశ్వర రావు, వెంకీ, పసుపులేటి శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ నాయకులు రాకేశ్, సూర్య, నిరుద్యోగులు పాల్గొన్నారు.

జక్కా వెంకయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తా..

- గడపగడపకు మన ప్రభుత్వంలో ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-కొడవలూరు

బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని దామర మడుగు గ్రామంలో మాజీ ఎంఎల్ఎ, సిపిఎం సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య విగ్రహాన్ని నిర్మిస్తానని, సిపిఎం నాయకులు సహకరిస్తే తన సొంత నిధులతో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పల్లిపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ దామరమడుగులో జక్కా వెంకయ్య జిల్లాలో ఎక్కడైనా సరే ఏ పంట కాలువ ఎక్కడుందో ఇట్టే పసిగట్టి చెప్పే జ్ఞానం ఆయన సొంతమన్నారు. ఆయన ఎనలేని ప్రజాసేవ చేశారన్నారు. ఆయన బాటలోనే తాను కూడా పయనిస్తానని తెలిపారు. ఇప్పటివరకు 39 సచివాలయాలు, 39,783 గడపలు తిరిగామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంచి కార్యక్రమం తలపెట్టారని ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు వెళితే ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతూ తన మనవడు పంపించాడని తమ సమస్యలు పరిష్కరిస్తున్నాడని ఆప్యాయంతో పలకరిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ చెర్లో సతీష్ రెడ్డి, చైర్ పర్సన్ మోర్ల సుప్రజా, మురళి, పుట్టా సుబ్రమణ్యం నాయుడు, వవ్వేరు కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ సూరా శ్రీనివాసులు రెడ్డి, కౌన్సిలర్ చీరల ప్రసాద్, తహశీల్దారు ప్రమీల, ఎంపిడిఓ నరసింహులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా చట్టాలను అమలు చేయాలి

మాట్లాడుతున్న మూలి ప్రమీల

ప్రజాశక్తి-మర్రిపాడు : ప్రస్తుత సమాజంలో బాలికలు, మహిళలపై రాష్ట్ర ప్రభుత్వం మహిళా చట్టాలను కఠినతరం చేయాలని ఐద్వా మండల అధ్యక్షురాలు మూలి ప్రమీల పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్‌పి ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళలు, బాలికలపై జరిగే వేధింపులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటా బయటా పలు రూపాలలో మహిళలు, బాలికలపై లైంగిక వేధింపులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మద్యం సేవించి దిక్కు తెలియనిస్థితిలో ఎలాంటి అఘాయిత్యాలకైనా పాల్పడుతున్నారన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశంలో మహిళలపై దాడులు సర్వ సాధారణమై పోయాయన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు వల్ల మహిళలు ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. మహిళలపై దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. మహిళా చట్టాలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా, ఐద్వా గ్రామ కార్యదర్శి ఖాసింబీ, ప్రిన్సిపాల్ హనుమంతురావు, ప్రధానోపాధ్యాయులు శివజ్యోతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ధనుంజయరెడ్డి

ప్రజాశక్తి-వరికుంటపాడు : ప్రముఖ పారిశ్రామికవేత్త డిఆర్ ఉత్తం అధినేత, ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులుగా నియమితులైన కొడవలూరు ధనుంజయరెడ్డి మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని, పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డిని, రాజ్యసభ సభ్యులు, వైసిపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు పనిచేసి విజయం సాధించేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గంలో ఉండే వైసిపి నాయకులు అందరిని కలుపుకొని పోయే విధంగా కృషి చేస్తానని వారందరి సహాయ సహకారాలతో ఉదయగిరిలో వైసిపి గెలుపునకు కృషి చేస్తానన్నారు.

ఉచిత ఉపకరణాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ఆత్మకూరు గవర్నమెంట్ హైస్కూల్ ప్రాంగణంలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం మంగళవారం ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు, ఎఎస్‌పేట, మర్రిపాడు, బుచ్చిరెడ్డిపాలెం, సంగం, అనంతసాగరం మండలాల నుండి వచ్చారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అవసరమైన ఉపకరణాల ధ్రువీకరించారు. ఎంపిడిఒ శ్రీనివాసులు, ఎంఇఒ షేక్ నజీర్‌బాషా, జిల్లా సమగ్ర శిక్ష సహిత విద్యా కోఆర్డినేటర్ ధనమ్మ, ఫిజియోథెరపిస్టులు ఐఇఆర్‌పిఎస్, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

విద్యతోపాటు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

మాట్లాడుతున్న ఎంఇఓ నజీర్‌బాషా

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ప్రతిఒక్క విద్యార్థి విద్యతో పాటు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి షేక్ నజీర్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని తొలిసారిగా జిల్లా సిఐటియు 11వ మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో జన విజ్ఞాన వేదిక ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని నేతాజీ టౌన్ హాల్ (పాత మున్సిపాలిటీ భవనంలో) ప్రతిభ పోటీలు పరీక్షలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యతోపాటు పోటీతత్వాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వ్యక్తి అభివృద్ధికి పురోగతికి విద్య అవసరమని, వ్యక్తి అభివృద్ధితో సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సమాజం అభివృద్ధితో దేశం మరింత పురోగతి చెందుతుందన్నారు. సిఐటియు మహాసభ అధ్యక్షులు శివయ్య మాట్లాడుతూ విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. లక్ష్యం దిశగా విద్యార్థులు ముందుకు సాగాలని ప్రతి విద్యార్థి పుస్తక పఠనం చేయాలని సూచించారు. ఈ ప్రతిభ పోటీలలో మండలములోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం, పాటలు, పోటీలు నిర్వహించారు. 1) వ్యాసరచన పోటీకి సంబంధించిన అంశం జూనియర్ విభాగం, భారతదేశ - పౌరులు ప్రాథమిక హక్కులు, సీనియర్ విభాగం అంశం ఆర్థిక అసమానతలు - ఫలితాలు పరిష్కారాలు, చిత్రలేఖనం జూనియర్ విభాగం మహిళా సాధికారత, సీనియర్ విభాగం శ్రామికులు సంపద సృష్టికర్తలు, వక్తృత్వ పోటీ జూనియర్ విభాగం, బాల కార్మిక వ్యవస్థ - నిర్మూలన అంశాలపై ప్రతిభ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అనూహ్య రీతిలో భారీగా విద్యార్థులు హాజరు కావడంతో పోటీలు ఆసక్తిగా జరిగాయి. తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించేందుకు విద్యార్థులు పోటీపడి మరీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విజేతలను నిర్ణయించేందుకు మురళీకృష్ణ, కెసి కృష్ణయ్య, ఖాజా రసూల్, అచ్యుత ప్రసాద్ పర్యవేక్షించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, ఎపి రైతు సంఘం నాయకులు ఎల్‌కె ప్రసాద్, జన విజ్ఞాన వేదిక, ప్రజానాట్య మండలి సభ్యులు షకూర్, గద్దర్ బాబు, బల్లి బాబు, నూతలపాటి పెంచలయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు బాలాజీ, రమణయ్య, తదితరులున్నారు.

'ఇదేమి ఖర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి-కావలి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో మంగళవారం 18వ వార్డులో క్లస్టర్ ఇన్‌చార్జ్ మన్నవ రవిచంద్ర, వార్డు ఇన్‌ఛార్జి శానం హరి సారథ్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి, వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, కష్టాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కుందుర్తి కిరణ్ కుమార్, తటవర్తి వాసు, మండవ వెంకట్రావు, షేక్ రఫీ అహ్మద్, పటాన్ అనిఫ్, పోలిశెట్టి మాలకొండయ్య, భోగిశెట్టి సుబ్రహ్మణ్యం, గుర్రాల వెంకటేశ్వర ప్రసాద్, ముఖ్య నాయకులు కావేటి చిన్నకోటయ్య, చట్టబత్తిన మాల్యాద్రి, చెన్నంశెట్టి పెంచలయ్య, రవి, గొట్టిపాటి రాము, హరీష్, అమీర్, పులివర్తి రవీంద్ర, భోగిశెట్టి రమేష్, నీలిశెట్టి రమణయ్య,తదితరులున్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : కొడవలూరులో జరిగిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రంలో కార్యక్రమంలో పాల్గొన్న ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి బాబాసాహెబ్ అంబేద్కర్ నివాళులు అర్పించారు.

ప్రజాశక్తి-కొండాపురం : అభివృద్ధి జరగాలంటే టిడిపి మళ్లీ అధికారంలోకి రావాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు అన్నారు. మంగళవారం సత్యవోలు పంచాయతీలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. సత్యవోలు పంచాయతీలో నూతనంగా ఏర్పాటుచేసిన పార్టీ కార్యాలయాన్ని గద్దె రామకృష్ణ గద్దె రాగయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్, మండల కన్వీనర్ లక్ష్మీనరసింహ, చెరుకూరి వెంకటాద్రి, యరవ కృష్ణయ్య, కాకి ప్రసాద్, మందపల్లి మాధవరావు, గంజం రాఘవేంద్ర, తదితరులున్నారు. మన రాష్ట్రంలో రాజ్యాగానికి ఇదేం ఖర్మ అని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్ర రెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, చక్కా మదన్, ఎంపిటిసి రాజేంద్ర, నాశం ప్రసాద్, విజయ్, రమణయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం

ప్రజాశక్తి-కావలి

పురపాలక ఉన్నత పాఠశాల పాతూరుకు చెందిన 2020-22 బ్యాచ్ ఎన్‌సిసి కేడెట్స్ 52 మందికి 'ఎ' సర్టిఫికెట్ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులందరికీ మంగళవారం సర్టిఫికెట్స్‌ను ప్రదానం చేశారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మతులసి మాట్లాడుతూ ఈ సర్టిఫికేట్ ట్రిపుల్ ఐటీ కళాశాలలో సీటు పొందడానికి, ఉన్నత చదువులలో, పోలీస్ శాఖ, ఆర్మీ, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ లాంటి ఉద్యోగాలలో రిజర్వేషన్ సౌకర్యం పొందడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్.సి.సి. అధికారి మస్తాన్ వలీ, ఆర్మీ సిబ్బంది హవల్దార్ మహేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు గ్రామ పంచాయతీలోని కనియంపాడు గ్రామం అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం గ్రామ సర్పంచ్ కొండేపోగు దిలీప్ కుమార్ పరిశీలించారు. ప్రభుత్వం అందించే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణను బాలింతలు, గర్భిణులకు ఎలా సరఫరా చేస్తున్నారో అక్కడే ఉన్న కొంతమందిని సర్పంచ్ అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్‌లో కొంత మేరకు సరఫరా కాలేదని, పక్కన ఉన్న సెంటర్ ద్వారా సరఫరా చేస్తున్నామని అంగన్‌వాడీ టీచర్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక తీసుకున్న వైఎస్ఆర్ సంపూర్ణ పోషణను సక్రమంగా అందరికీ అందించాలని తెలిపారు. ప్రతి తల్లి కూడా ఆరోగ్యకరమైన బిడ్డలను ప్రసవించాలని, అందుకు అంగన్‌వాడీ సిబ్బంది నిరంతరం వారికి తగిన సూచనలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ మహాలక్ష్మి, ఆయా వెంగమ్మ, గర్భిణులు, బాలింతలు, తదితరులున్నారు.

సాగునీటి కాలువలో పూడికతీత పనులు

ప్రజాశక్తి-కొడవలూరు : యుద్ధ ప్రాతిపదికన సాగునీటి కాలువ పూడికతీత పనులు చేపడుతున్నట్లు డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు తెలిపారు. మండలంలోని టపా తోపు వద్ద తూర్పు కాలువ పూడిక తీత పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెల్టా ప్రాంతంలో రబీ పంటకు కాలువల పూడికతీత అవసరమని భావించామన్నారు. ఇరిగేషన్ డిఇ. ఎన్ మధుసూదన్ మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు దష్ట్యా కాలువల పూడికతీతకు చర్యలు తీసుకున్న ఎంఎల్ఎ ప్రసన్నకుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పి సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఏఈ పార్థసారథి, వైసిపి మండల కన్వీనర్ గంధం వెంకట శేషయ్య, నాయకులు పిట్టి సూర్యనారాయణ, ఇసనాక సునీల్ రెడ్డి, మారం రంగారెడ్డి, డి.సాయిరెడ్డి, జి.జనార్దన్ రెడ్డి, ఎం నాగేశ్వరరావు, ముజీర్ పాల్గొన్నారు.

జగనన్న లే అవుట్లలో పరిశీలన

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని సింగపేట, చవటపాలెం, దయాకర్ రెడ్డి, టైలర్స్ కాలనీలను మంగళవారం కావలి ఆర్‌డిఒ శీనానాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇల్లు నిర్మాణాలు చేసుకునేందుకు అనేక వసతులు కల్పించిందని వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ చెంచయ్య, నగర పంచాయతీ కమిషనర్ ఫణి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పలుచోట్ల అంబేద్కర్ వర్ధంతి

ప్రజాశక్తి-అల్లూరు

మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహం సందర్భంగా మంగళవారం ఎస్‌సి, ఎస్‌టి నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్‌టిసెల్ నాయకుడు దాసరి పోలయ్య, దళిత నాయకుడు ఎల్లు సాల్మన్ రాజ్, ముసలి నవీన్, దానం, మాలాద్రి, ధన్యాసి మారుతిరావు, గిరి, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని బస్టాండ్ సెంటర్లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన విగ్రహానికి పూలమాలవేసి వైసిపి మండల కన్వీనర్ బాల గురువారెడ్డి వైసిపి ఎస్‌సిసెల్ అధ్యక్షులు తాతపూడి డేవిడ్ ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎస్‌సిసెల్, వైసిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వరికుంటపాడు మండలంలోని తూర్పు చెన్నంపల్లిలో ఆదర్శ సేవా సంస్థ ప్రాంగణంలో మంగళవారం ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆదర్శ సేవాసంస్థ అధ్యక్షులు బక్క ఆదయ్య నిర్వహించారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కంపసముద్రం ప్రభుత్వ బాలుర వసతి గృహంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా హాస్టల్ సంక్షేమాధికారి అంకయ్య ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది బాషా, విద్యార్థులున్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలో పలుచోట్ల ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు కార్యాలయాల్లో మంగళవారం ఘనంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఉపఖజాన శాఖ అధికారి ఎపి ఎన్‌జిఒ తాలూకా అధ్యక్షులు బొమ్మ తట్టు శ్రీహరి, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు బకీరు జాషువా, నూతన ఎపి ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు నలిపోగు ప్రసాద్, ప్రభుత్వ కార్యాలయాలు సచివాలయ పాఠశాలలలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం బోగోలు బజార్ సెంటర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల లేసి పలువురు నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ కె.చంద్రశేఖర్, జై భీమ్ అంబేద్కర్ సేవాదళ్, మానవ హక్కుల పరిరక్షణ సభ్యులు బత్తుల రవిచంద్ర, బోగిరి యోహాను, మిట్ట అశోక్, దాసరి సునీల్, బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ నూరుద్దీన్, వార్డు మెంబర్ బొంత సుధీర్, వాకర్స్ మాజీ అధ్యక్షుడు కుందుర్తి శ్రీనివాసులు, ఎంఆర్‌పిఎస్ రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పలు రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పట్టణం లోని అంబేద్కర్ విగ్రహాల వద్ద మంగళవారం పూలమాలలేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వైసిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత నాయకులు గంధం ప్రసన్నాంజనేయులు, పందిటి కామ రాజు, కుందుర్తి శ్రీనివాసులు, పాల్గొన్నారు. **జనసేన పార్టీ ఆధ్వర్యంలో :** డాక్టర్ .బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కావలిలోని బ్రిడ్జి సెంటర్‌లో ఉన్న జనసేన నేత అళహరి సుధాకర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బెల్లంకొండ.వెంకటేశ్వర్లు, కోలా సుధాకర్, వెంకటేశ్వర్లు, మస్తాన్, చంటి, రిషికేష్, శరణ్ పాల్గొన్నారు. **ఎం.ఆర్.పి.ఎస్. ఆధ్వర్యంలో..** కావలిలోని అంబేద్కర్ విగ్రహానికి ఎంఆర్‌పిఎస్ నాయకులు మంగళవారం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గొంచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, చేవూరి కిరణ్ మాదిగ, అక్కిల గుంట చిట్టి బాబు, కత్తి శివయ్య మాదిగ, చేవూరి ప్రసాద్, పాల్గొన్నారు. **యానాది సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో** కావలిలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాపూరు క్రిష్ణయ్య, వెంకట శేషయ్య, తలపల ప్రకాష్, తలపల జకరయ్య, తలపల జయరాజు, బాపట్ల చెంచురామయ్య, కత్తి జనార్దన్, రాపూరు రాదమ్మ పాల్గొన్నారు. **తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం కార్యకర్తలు, అభిమానులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి ఏరియా ఆసుపత్రిలోని రోగులకు రొట్టెలు పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : అంబేద్కర్ ఇండియా మిషన్ ఆత్మకూరు డివిజన్ కన్వీనర్ మురళి పట్టెడ ఆధ్వర్యంలో ఎఐఎం వ్యవస్థాపకులు పివి సునీల్ కుమార్ పిలుపుతో జిల్లా ఇన్‌ఛార్జి చింతల రమేష్ నాయుడు ఆదేశాలతో జిల్లాలోని గ్రామ గ్రామాన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా డిజిటల్ కన్వీనర్ ఆళహరి శివ, డివిజన్ కోకన్వీనర్ జూగుంట కొండయ్య, డివిజన్ గౌరవాధ్యక్షులు పాణ్యం పెంచలయ్య, డివిజన్ సభ్యులు కల్లు సురేష్, డి పెంచల స్వామి, కర్ర నాగేంద్రయ్య, సైనికులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వాగాల శ్రీహరి మాట్లాడుతూ అంబేద్కర్ జాతికి చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, లక్కు కృష్ణ ప్రసాద్, ఎం.నాగేంద్ర, రమణయ్య, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యంలో : రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు వైసిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ కు పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌సిసెల్ అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలక చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్లు మహబూబ్ బాషా, కొండా స్వరూపరాణి , నోటి వినయ్‌కుమార్ రెడ్డి, నలిశెట్టి సీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ కెరియర్ సెంటర్‌లో ఎంఎల్‌సి సందర్శన

ప్రజాశక్తి-నెల్లూరు

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ అనగా మోడల్ కెరియర్ సెంటర్‌లో సందర్శించారు. డిస్ట్రిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ అందెల సురేష్ కుమార్‌తో కలిసి అంబేద్కర్ వర్ధంతిలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని, అందులో భాగంగా ఎంప్లాయిమెంట్ మోడల్ కేర్ సెంటర్‌గా తీర్చిదిద్దారని తెలిపారు. నిరుద్యోగ యువతకి కౌన్సిలింగ్ సెంటర్లో కెరియర్ సెంటర్లో నిరుద్యోగ యువతకి కావాల్సిన సైకోమెట్రిక్ ఆఫ్ లైన్ టెస్టింగ్ టూల్ ఐటీ లాబ్లో చాలా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్ఎంపిఎస్ రాష్ట్ర గౌరవ ఎస్.కె. చాన్‌బాషా, జిల్లా సమితి కార్మిక శాఖ గౌరవ సలహాదారులు వేరుతాటి వెంకటేశ్వర్లు, జిల్లా తల్లిత నాయకులు ఆరవ ప్రభాకర్, మహిళ మండలి జిల్లా ప్రెసిడెంట్ సుజాతమ్మ భాను, జిల్లా ఉపాధి కార్యాలయం సిబ్బంది ప్రేమలత, రాంప్రసాద్ ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రటానికి వేమిరెడ్డి నివాళులు

ప్రజాశక్తి-నెల్లూరు

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి రాజ్యసభ సభ్యులు, జిల్లా వైసిపి అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సమాజంలోని అసమానతలు రూపుమాపడానికి, అందరికీ సామజిక న్యాయం, సమాన హక్కులు వర్తించేలా రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా పోరాడిన మహనీయులు అని, ఆయన ఆశయాలకు అనుగుణంగా నడవాలని ఆయన సేవలను స్మరించుకున్నారు.